# ఆదరించండి..అండగా ఉంటా

## పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి

మహ్మదాబాద్/గండీడ్ నవంబర్ 25: కాంగ్రెస్, బీజేపీ ఎత్తులను చిత్తు చేసి కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పరిగి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మహేశ్‌రెడ్డి ఓటర్లను కోరారు. ఉమ్మడి గండీడ్ మండల పరిధిలో ని గాధిర్యాల్, గువ్వనికుంట తండా, చౌదర్‌పల్లి, పెద్ద తండా, మంగంపేట్, దేశాయిపల్లి, జూలపల్లి, ఎల్కిచెరవు తండా, నంచర్ల, రుసుంపల్లి, చిన్నవార్వల్, పెద్దవార్వల్, సాలార్‌నగర్ తదితర గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి తన పై నమ్మకంతో పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా మరోసారి అవకాశం ఇచ్చారని ప్రజలు ఆశీర్వదిస్తే నిజాయితీగా అవినీతికి తావు లేకుండా ప్రజాసేవ చేస్తాన్నారు. తను రాజకీయ జీవితంలో మచ్చలేని మనిషిగా ప్రజా సేవకే వినియోగించాను తప్ప ఏనాడు నియోజకవర్గ ప్రజలకు తలవంపులు తెచ్చే పనిచేయలేదన్నారు. మరోసారి గెలిపించండి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అన్నపూర్ణ తెలంగాణగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందన్నారు. ఈ సందర్భంగా మ్యానిఫెస్టోలోని వివిధ అంశాలను ప్రజలకు వివరించారు. తండాలను, చిన్న చిన్న గ్రామాలను ప్రత్యేక గ్రామ పంచాయితీలుగా చేసి అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్‌దేనన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా పరిగి నియోజకవర్గం సస్యశామలం కానున్నట్లు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మేన్ లక్ష్మినారాయణ, వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడే గోపాల్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు ఉప్పరి గోపాల్, పార్టీ ఉమ్మడి మండలాల అధ్యక్షులు పెంట్యానాయక్, భిక్షపతి, సర్పంచ్‌లు, వెంకట్‌రాంరెడ్డి, రాఘవేందర్, కిరణ్ కుమార్‌రెడ్డి, అంజిలయ్య, వెంకటమ్మ, శ్రీనివాస్, అంజిలమ్మ, లలితా, డైరెక్టర్లు అశోక్ గౌడ్, వెంకటయ్య, రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ సంజీవరెడ్డి. నాయకులు గోపాల్‌రెడ్డి, రాజేశ్వర్, రాంచంద్రారెడ్డి, తిర్మల్‌రెడ్డి, ఆశోక్‌రెడ్డి, రాజు గౌడ్, గఫర్‌ఖాన్, నారాయణరెడ్డి, యాదయ్య, సుంకిరెడ్డి వరుణ్ రెడ్డి, గోవిందరెడ్డి, అంజి లయ్య, వెంకట్‌రాంరెడ్డి, చిన్న హన్మయ్య, రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, హన్మంతు, కృష్ణారెడ్డి, కిష్టయ్య, బంటు సాయిలు, రాజిరెడ్డి, రమేశ్‌రెడ్డి, ఆంజనేయులు గౌడ్, సాబేర్, మఖ్బుల్, గోవర్దన్‌రెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.



కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

# రైతుల గురించి ఆలోచించేది బీఆర్ఎస్ మాత్రమే



అమ్లీకుంట గ్రామంలో మట్లాడుతున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి

## 28 నుంచి రైతుబంధు జమ : ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

కోస్గి, నవంబర్ 25: రైతుల గురించి ఆలోచించే ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కటే అని కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం కోస్గి మండల కేంద్రంలోని సరంగరావు పల్లి, కుమ్మరి కుంట తండా అమ్లీకుంట గ్రామల్లో ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. రాష్ట్రంలో రైతుల గురించి ఆలోచించే పార్టీ బీఆర్ఎస్ మాత్రమే అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ముందు మాత్రమే కనిపిస్తారన్నారు. కొడంగల్‌లో రేవంత్‌రెడ్డి గ్రామల్లోకి వచ్చి ప్రచారం చేయకుండా ఓట్లు అడిగితే ప్రజలు నమ్ముతారా అని ఎద్దేవా చేశారు. ఈనెల 28 నుంచి రైతులకు రైతు బంధును అకౌంట్లో ప్రభుత్వం జమచేయనున్నట్లు తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. అంతకుముందు వివిధ గ్రామాల్లో కార్యకర్తలు నాయకులు ఎమ్మెల్యేకు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఆయా కార్యక్రమాల్లో జడ్పీటీసీ ప్రకాశ్‌రెడ్డి, సర్పంచ్‌లు రమేశ్‌నాయక్, కృష్టమ్మ నాయకులు చెన్నప్ప, బాల్‌రెడ్డి, బాలవర్ధన్ , శేఖర్ గౌడ్, రవి పాల్గొన్నారు.


# ముమ్మరంగా ఇంటింటి ప్రచారం

కులకచర్ల, నవంబర్ 25 : కులకచర్ల మండల కేంద్రంలో మాజీ ఎంపీటీసీ మాలె కృష్ణయ్య గౌడ్, ఘనాపూర్ గ్రామంలో కామునిపల్లి మాజీ సర్పంచ్ బాలయ్య, బీఆర్ఎస్ జిల్లా నాయకురాలు సునందబుగ్గన్నయాదవ్, ఘనాపూర్ ఎంపీటీసీ తనయుడు వెంకట్, సాల్వీడ్‌లో మాజీ సర్పంచ్ కొండయ్య, యువకులు, ముజాహిద్‌పూర్ గ్రామంలో పార్టీ మండల మాజీ అధ్యక్షుడు సారా శ్రీనివాస్‌లు ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు.


**దోమ:** కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, వైస్ ఎంపీపీ మల్లేశం కోరారు. శనివారం మండల కేంద్రంలో సర్పంచ్ రాజిరెడ్డి గ్రామ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించగా, మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో వైస్ ఎంపీపీ మల్లేశం, బడెంపల్లి గ్రామంలో సర్పంచ్ కవితాశ్రీనివాస్‌రెడ్డి, దొంగ ఎన్కెపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గోపాల్‌గౌడ్, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ లక్ష్మయ్య ముదిరాజ్, కోఆప్షన్ సభ్యుడు ఖాజాపాషా, వార్డు సభ్యులు సాయిలు, వసంతరావు పాల్గొన్నారు.



కులకచర్ల మండలం సాల్వీడ్‌లో ....



దోమ: కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న నాయకులు



కులకచర్లలో ప్రచారం చేస్తున్న మాజీ ఎంపీటీసీ మాలె కృష్ణయ్యగౌడ్

### అభివృద్ధి కొనసాగాలంటే

# బీఆర్ఎస్‌ను గెలిపించాలి



మహిళలతో మాట్లాడుతున్న ప్రతిమారెడ్డి

పరిగి, నవంబర్ 25 : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పరిగి పట్టణం అభివృద్ధి చెందిందని, ఈ అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి సతీమణి ప్రతిమారెడ్డి పేర్కొన్నారు. శనివారం పరిగి మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల మహేశ్‌రెడ్డిని గెలిపించాలని ప్రతిమారెడ్డి ఇంటింటి కీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిమారెడ్డి మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని మంత్రి కేటీఆర్ ద్వారా మొదటి విడతలో రూ.15కోట్లు, రెండవ విడతలో రూ.25కోట్లు మంజూరు చేయించారన్నారు. మొదటి విడతలో చేపడుతున్న పనులు పూర్తి కావచ్చాయని చెప్పారు. రహదారుల వెడల్పు, సెంట్రల్ లైటింగ్ సిస్టమ్, అన్ని కాలనీలలో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టడం జరిగిందని చెప్పారు. రూ.25కోట్లకు సంబంధించిన పనులకు టెండర్లు పిలిచారని, సాధ్యమైనంత త్వరగా పనులు ప్రారంభం కానున్నట్లు పేర్కొన్నారు. అభివృద్ధి ఇలాగే కొనసాగి పరిగి ఆదర్శవంతమైన పట్టణంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. బీఆర్ఎస్‌ను గెలిపించి అభివృద్ధిని స్వాగతించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వేముల కిరణ్, కో–ఆప్షన్ సభ్యుడు ముజమిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం



ప్రచారం చేస్తున్న నాగేందర్‌గౌడ్, ఎమ్మెల్యే సోదరి అర్చనారెడ్డి

పూడూరు, నవంబర్ 25: కారుగుర్తుకే ఓటేద్దాం కొప్పుల మహేశ్‌రెడ్డినే గెలిపిద్దామని పరిగి ఎన్నికల ఇన్‌చార్జి నాగేందర్‌గౌడ్, ఎంపీపీ మల్లేశం, మహేశ్ రెడ్డి సోదరి అర్చనారెడ్డి, పరిగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అజారొద్దీన్ మన్నెగూడ, చన్గోముల్ గ్రామాల్లో శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వినోద్‌గౌడ్, అధిల్, మాజీ సర్పంచ్ సాయులు, నాకులు అకీం, దయాగౌడ్, జావిద్, బుచ్చప్ప, మల్లయ్య, రహిస్‌ఖాన్, ఇబ్రహీం,అన్వర్ పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి..



గులాబీ కండువాలు కప్పుతున్న జెడ్పీటీసీ నాగిరెడ్డి

దోమ, నవంబర్ 25: మండల పరిధిలోని బొంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కిష్టపురం రమేశ్, బెస్త రమేశ్, నయీమ్ శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. బొంపల్లి ఎంపీటీసీ రాఘవపురం రాములు ఆధ్వర్యంలో దోమ జడ్పీటీసీ నాగిరెడ్డి సమక్షంలో పరిగిలోని ఆయన నివాసంలో పార్టీలో చేరారు. వారికి జడ్పీటీసీ పార్టీ కండువాలు కప్పి బీఆర్ఎస్ లోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గోపాల్‌గౌడ్,ఉప సర్పంచ్ రఫీక్ పాషా,మాజీ ఎంపీటీసీ సంగయ్య, షేర్ ఖాన్, షఫీ, పవన్‌యాదవ్, అనంతయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.